

జన్మభూమి కార్యక్రమంలో సామూహిక సీమంతాలు చేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు, మేయర్ పావని

తూర్పు గోదావరి వార్త

బుధవారం 3, జనవరి 2018 — 8 పేజీలు

భీమేశ్వరాలయంలో
ఘనంగా జన్మనక్షత్ర పూజలు
పూజల్లో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి చినరాజప్ప దంపతులు



ఆలయంలో ఆరుద్ర నక్షత్ర పూజల్లో పాల్గొన్న మంత్రి రాజప్ప దంపతులు

సామర్లకోట, జనవరి 2, ప్రభాతవార్త

పంచారామా క్షేత్రాల్లో ఒకటైన శ్రీకుమారరామ భీమేశ్వరాలయంలో స్వామి వారి జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్ర పూజలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప,అనూరాధ దంపతులు ముఖ్య అతిధులుగా విచ్చేసిపాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాదికారి పులి నారాయణమూర్తి, ధర్మకర్తల మండలి చైర్మన్ కంటె జగదీష్‌ల ఆధ్వర్యంలో ఆలయంలో నిర్వహించిన తొలి అభిషేక పూజల్లో మంత్రి రాజప్ప దంపతులు పాల్గొనగా వారిని ఆలయ మర్యాదల చొప్పున అదికారులు ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన పూజల్లో వారు పాల్గొనగా పూజలనంతరం మంత్రి దంపతులను ఆలయ పండితులు ఘనంగా సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా ఆలయంలో విఘ్నేశ్వర పూజ, స్వామి వారికి పంచామృతాభిషేకాలు, నిర్వహించిన వెండి జతారుఘూటంతో ప్రత్యేక రీతిలో అలంకరించి పూజలను నిర్వహించారు. తెదేపా పట్టణాధ్యక్షులు అడబాల కుమారస్వామి, పెద్దాపురం సిఐ ప్రసన్న వీరయ్యగౌడ్, ఎస్ఐ ఎల్ శ్రీను, మహిళా ఎన్ఐ లక్ష్మీకాంత్, ఆలయ ధర్మకర్తలు, తేదేపా నాయకులు, ఆలయ పండితులు పాల్గొన్నారు.

పోలవరం, పుష్కరకాల్వల మట్టి యధేచ్ఛగా తవ్వకాలు
జగ్గంపేటలో చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్నట్టు
మట్టి అమ్ముకుంటున్నా పట్టించుకోని అధికారులు

జగ్గంపేట, జనవరి 2, ప్రభాతవార్త:

జగ్గంపేటలో పోలవరం, పుష్కర కాలువల ప్రక్కన ఉన్న మట్టి యద్ధేచ్ఛగా ఆక్రమా తవ్వకాలు జోరందుకున్నాయి. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేస్తున్నప్పటికీ అధికారులు స్పందిచకపోవడం దారుణం, కళ్ల ముందే మట్టి తవ్వకాలు జరుగుతున్నా గాని అధికారులు కనీసం నోరు మేదపడం లేదు. చెరువుల్లో నుంచి మట్టిని, పోలవరం, పుష్కర కాలువల త్వవడంతో ప్రక్కన్న గుట్టలుగా నిల్వ ఉంచిన పెద్ద, పెద్ద మట్టి కొండలు, సుద్ధరాయిని సైతనం ఆక్రమందారులు పెద్ద ఏత్తున్న జెసీబి క్రైయిన్‌లతో త్వవి ట్రాక్టర్లు, లారీ టిప్పరుల ద్వారా తరల్లించి ఎక్కడైన ఖాళీ స్థలాలు ఉంటే వాటిని నింపేందుకు ఫీల్లింగ్ క్రాంటాక్టు ఒప్పుకుని కొన్ని గ్రూపులుగా ఏర్పడి వారి



జెసీబితో మట్టిని త్రవ్వుతున్న దృశ్యం

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పెద్ద ఏత్తున్న సొమ్ములు సంపాధించుకుంటున్నారు. వీరి అగడాలకు అడ్డు అదుపు లేకుండా పొతుంది. ఎక్క మట్టి కనిపిస్తే అక్కడ త్వకాలు చేప్పటి మొత్తం శూన్యంగా చేస్తున్నారు. కొంత మంది చోట నాయకులు చెట్టు పేరు చెప్పికుని కాయలు అమ్ముకున్నట్లు, జగ్గంపేట ముఖ్య నాయకుడు అనుచరులమని ప్రముఖ ప్రజాప్రతినిధి తాలుకా అని చెప్పి ఖాళీ స్థలాలు ఫిలింగ్, మట్టితో నింపేందుకు కాంట్రాక్టు కుదుర్చుకుని (తరువాయి 3లో...)

గ్రామాలలో ఘనంగా జన్మభూమి ప్రారంభం



జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ

పిఠాపురం రూరల్, జనవరి 2, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన జన్మభూమి కార్యక్రమంలో మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. పిఠాపురం మండలం విరవ మరియు బి.ప్రత్తిపాడు గ్రామాలతో పాటు మరికొన్నిచోట్ల ఈకార్యక్రమం జరిగింది. ఆయా జన్మభూమి కార్యమాలలో పిఠాపురం ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ పాల్గొన్నారు. ప్రభుత్వ పధకాలను ప్రజలకు వివరించారు. (తరువాయి 3లో...)

అభివృద్ధి-సంక్షేమం తెలుగుదేశం లక్ష్యం
దళితుల అభివృద్ధికి బోస్ చేసేందేమిలేదు
కోటిపల్లి జన్మభూమి బహిరంగసభలో ఎమ్మెల్యే తోట



కోటిపల్లి బహిరంగ సభలో ఎంఎల్ఏ తోట త్రిమూర్తులు

కె.గంగవరం(ద్రాక్షారామ), జనవరి 2, ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమం అనే కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజలను అభివృద్ధి పరచడమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఏ తోట (తరువాయి 3లో...)

నియోజకవర్గానికి 4వేలు ఫించన్లు
ప్రజా సమస్యలు పరిష్కారానికే
జన్మభూమి-మాఊరు
రంపచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి



శరభవరం జన్మభూమి-మాఊరు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి

రాజవొమ్మంగి, జనవరి 2, ప్రభాతవార్త

ప్రజాసమస్యలు పరిష్కారానికే జన్మభూమి-మాఊరుకార్యక్రమం (తరువాయి 3లో...)

పోలవరం కోసం 'కాంగ్రెస్ మహాపాదయాత్ర'ను జయప్రదం చేయండి

జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మరోతి శివగణేష్

గండేపల్లి, జనవరి 2, ప్రభాతవార్త:

2019లోపు పోలవరం ఇందిరా సాగర్ ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనవరి 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు ధవళేశ్వరం నుండి పోలవరం వరకు మహాపాదయాత్ర కార్యక్రమంలో ప్రచారంలో భాగంగా గండేపల్లి మండలం నీలాద్రిరావుపేటలో జిల్లా ప్రధాన కార్యదర్శి డా. నక్కా సత్తిరాజు ఇంటి వద్ద గోడపత్రిక విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివగణేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి జీవనాడి లాంటి, జీవనాధారమైన ఇందిరాసాగర్ పోలవరం ప్రాజెక్టును కాంగ్రెస్ పాలనలో జాతీయ ప్రాజెక్టుగా నిర్ధారించి, చట్టంతో పొందుపర్చి, మొత్తం నిర్మాణ భాధ్యత, నిధుల సమకూర్చే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని 2013 విభజన చట్టం పొందుపర్చుడాని ఎన్‌డిఏ కేంద్ర ప్రభుత్వం, టిడిపి రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యము చేయడానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. జగ్గంపేట నియోజకవర్గం నుండి వేలాదిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు, రైతులు పోలవరం ప్రాజెక్టు కోసం కాంగ్రెస్ మహాపాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని శివగణేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వత్సవాయి బాబు, అడబాల కుందరాజు, ఎవి సుధాకర్, నక్కా సత్తిబాబు, నకిరెడ్డి ప్రసాద్, చిట్యాల సత్యనారాయణ, నేదూరి భాస్కరావు, రాంబాబు, నీలం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

3న జన్మభూమి-మాఊరు గ్రామ సభలు జరిగే పంచాయతీలు ఇవే

రాజవొమ్మంగి, జనవరి 2, ప్రభాతవార్త

3తేదీన జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగే పంచాయతీలు వివరాలు ఇలా ఉన్నాయి. యంపిడిఓ కట్టుపల్లి రాజవిజయ టీమ్ లీడర్‌గా ఉదయం లబ్బర్తి, మద్యాహ్నం లాగరాయి పంచాయితీ కార్యాలయాలు వద్ద గ్రామసభలు జరుగుతాయి. మండల తహశీల్ధార్ శ్రీనివాస్ టీమ్ లీడర్‌గా ఉదయం లోదొడ్డి, మద్యాహ్నం వాతంగి పంచాయతీ కార్యాలయాలు వద్ధ గ్రామసభలు జరుగుతాయి.

ఉద్యోగాలకు 82మంది ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థులు ఎంపిక

గండేపల్లి, జనవరి 2, ప్రభాతవార్త:

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్ నందు గల ఆదిత్య పాలిటెక్నికల్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రముఖ కంపెనీ ఫిజర్ హోస్పిరా వారు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 82మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనారని ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఎస్. సతీష్‌రెడ్డి తెలియజేసారు. ప్రముఖ ఫార్మశీ కంపెనీలో ఉద్యోగాలకు జరిపిన ఇంటర్వ్యూలలో విశేష ప్రతిభ కనబరిచి 82మంది ఎంపిక కావడం ఆనందదాయకం అని, ఎంపికైన అభ్యర్థులు విశాఖపట్నం బ్రాంచ్ నందు పనిచేయాల్సి ఉంటుందని, వీరికి శిక్షణ సమయంలో నెలకు రూ. 13500లు గౌరవ వేతనం లభిస్తుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల ఎస్‌టివిఎస్ కుమార్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులతో సమానంగా ల్యాబ్‌లు చేయించడం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ సిబ్బంది శిక్షణ, ప్లేస్‌మెంట్ విభాగంవారి తర్ఫీదు ఈ అద్భుత విజయానికి కారణం అని అన్నారు. ఈ సమావేశంలో ఆదిత్య క్యాంపస్ డైరెక్టర్ డా. ఎం. శ్రీనివాసరెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ. మాధవరావు తదితరులు విద్యార్థులను అభినందించారు.

అలరించిన గాత్ర కచేరి

అనపర్తి, జనవరి 2, ప్రభాతవార్త:

19వ త్యాగరాజ ఆరాధనోత్సవాలు మంగళవారం రాత్రి శ్రీశారధాసంగీత కళాసమితి ఆధ్వర్యంలో స్ధానిక టిటిడి కృళ్యాణమండపంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. డాక్టర్‌స్వర్ణలతజ్యోతిప్రజ్వల్లన గావించడంతో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈసందర్భంగా కాకినాడకు చెందినా కొండిశ్రీనివాసరాజారావు బృధంచే గాత్ర కచేరిలో అన్నమయ్య కీర్తనలు పాడి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో కర్రిసాంబశివారెడ్డి, పిరాధాకృష్ణ, తేతెలి నారాయణరెడ్డి, శ్రీశారధాసంగీత కళాసమితి సభ్యులు తమలంపూడి చిన ఆదిరెడ్డి, నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, కొవ్వూరి రఘునాధరెడ్డి, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, రెడ్డి సతీష్, మేడపాటి చెల్లారెడ్డి, కర్రి వెంకటరామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో దేవాదాయ భూములు 32800 ఎకరాలు

సర్వే నెంబర్‌లు మార్పుకు జన్మభూమిలో పరిష్కారం

డిప్యూటి కమీషనర్ ఎల్ రమేష్‌బాబు

కరప,జనవరి 2,ప్రభాతవార్త

జిల్లాలో దేవాదాయ శాఖ కు సంబదించి దాతలు ఆయా ఆలయాల్లో దీపదూప నైవేద్యంకు అందించిన భూములు సుమారు 32800 ఎకరాలు ఉన్నాయని,వాటి హద్దులకు సంబందించి రిజిస్టేషన్ సమస్యలు పరిష్కారంకు జన్మభూమి కార్యక్రమాల్లో మండల దేవాదాయ శాఖ ఆఫీసర్‌లను నియమించినట్లు డిప్యూటి కమీషనర్ ఎల్ రమేష్ బాబు తెలిపారు. కరప మండలంలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సామాన్య రైతులు వారి పొలాలకు సంబందించి దేవాదాయ శాఖ భూముల్లో సర్వేనెంబర్‌ల్లో ఉంటే వాటికి సంబందించి రిజిస్టేషన్ చేసుకోవడం కుదరదని దానికి గాను నోషన్ సభ్ డివిజన్ చేసుకోవలసి వస్తుందని తెలిపారు. జిల్లాలో సుమారు 120 కేసులు కగాను ఇంత వరకూ సుమారు 72 కేసులు పరిష్కారం చేసినట్లు ఇంకా 30 కేసులు వివిద దశల్లో పరిష్కారం కొరకు చేపడుతున్నామని తెలిపారు .జిల్లా వ్యాప్తంగ ఉన్న దేవాదాయ శాఖ పొలాలకు సంబందించి రిజిస్టేషన్ అభ్యాంతరాలు ఉంటే ఈ జన్మభూమి కార్యక్రమాల్లో మండల ఇన్‌చార్జి అదికార్లు ద్వారా తెలియజేయాలని తెలిపారు. ఉదాహరణకు ద్రాక్షారామ గ్రామంలో సుమారు 65 ఎకరాలు ఉండగా సర్వే నెంబర్ 262/1 ఉందని దానికి రిజిస్టేషన్ సమస్యలు రావడంతో అక్కడ ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు అదికార్లుతో చర్చలు జరిపి ఆర్‌డిఓ ద్వారా సర్వే నెంబర్ మార్పు చేసారని తెలిపారు. దీనికి గాను దేవాలయం కేవలం రెండు ఎకరాల్లో ఉందని దానికి గాను రెవెన్యూ శాఖ అదికార్లుకు కొత్తగా 5/55 సర్వే నెంబర్ ను కేటాయించారని ఈ సర్వే నెంబర్‌లో ఎటువంటి రిజిస్టేషన్‌లు జరగకుండా ఉండే విదంగా బ్లాక్ చేస్తారని తెలిపారు. జన్మభూమి కార్యక్రమాల్లో జిల్లా దేవాదాయ శాఖ అదికార్లు సేవలు వినియోగించుకోవాలని డిసి రమేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డివిజన్ ఇన్స్‌పేక్టర్ దేగల సతీష్‌కుమార్,సిబ్బంది దేవు శెట్టి రామారావు,లీలారావు,రఘు తదితరులు పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణులకు ఇండ్ల నిర్మాణం

డిఎల్‌ఓ సాంబశివరావు

కరప,జనవరి 2,ప్రభాతవార్త

పేద బ్రాహ్మణుకలు ఇండ్ల స్ధలాలు కేటాయించి ఇళ్ళ నిర్మాణం చేయడానికి స్దానిక వేళంగి పిహెచ్‌సి చైర్మన్ చుంద్రు వెంకన్నారావు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు బ్రాహ్మణ కార్పోరేషన్ డిఎల్‌ఓ డిహెచ్‌వి సాంబశివరావు తెలిపారు.మంగళవారం వేళంగిలో పిహెచ్‌సి చైర్మన్ చుంద్రు వెంకన్నారావు చౌదరి తో సుమారు 20 కుటుంబాల బ్రాహ్మణులు సమావేశం అయ్యారు. వీరి పేదరికం కారణంగా కనీసం ఇల్లు లేని విదంగా జీవనం సాగిస్తున్నారని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబుకు వివరించారు. దీనికి గాను సుమారు 50 ఏళ్ల క్రితం ఓరిస్సా నుండి కరప మండలం లో స్ధిర బడి పౌరహిత్యం చేసుకుంటున్న బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోవాలని బ్రాహ్మణ కార్పోరేషన్ నాయకులు అదికార్లును,నాయకులను కోరారు. అయితే ఎన్‌టిఆర్ గృహ నిర్మాణం ద్వారా రూ 1.5 లక్షల సరిపోవని సాంబశివరావు తెలియజేయడంతో వేళంగిలో ఉన్న వారితో సహాయం చేయిస్తామని వెంకన్నారావు తెలిపారు. వీరికి కరపకు చెందిన పేకేటి వెంకన్న అనే కాంట్రాక్టర్ ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి ముందుకొస్తున్నందున వారి కి దాతలు వెంకన్నరావు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కుటుంబాలకు చెందినవారు పాల్గొన్నారు. బ్రాహ్మణ పథకాలపై అరట్లకట్ట,గొడ్డటిపాలెం లో జరిగిన జన్మభూమిలో డిఎల్‌ఓ సాంబశివరావు వివరించారు.

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

నెల్లిపాక, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం నెల్లిపాక టిడిపి నాయకులు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషిక్తకిషోర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.చింతూరులోని ఆయన నివాసానికి వచ్చిన మండల అధ్యక్షులు ముప్పా శ్రీనివాస్,కిలారు వెంకన్న,యంపిపి శ్యామల,తదితరులు పివోకు పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

జన్మభూమి కార్యక్రమంలో సమస్యలు వెల్లువ

ఇళ్ల పట్టాలకు అదికార్లును నిలదీసిన ప్రజలు

కరప,జనవరి 2,ప్రభాతవార్త

కరప మండలంలో మంగళవారం ఉదయం నుండి సాయంత్ర వరకూ జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో అరట్లకట్ట,గొడ్డటిపాలెంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్బంగా కరప మండల అదికార్లుతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు,నాయకులు పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేయించారు. అదికార్లు దీన్ని చదివి వినిపించగా హాజరైన సభ్యులు ప్రతిజ్ఞ చేసారు ముఖ్యంగా గత జన్మభూమిలో అందిన అర్జీలు పరిష్కారం ఏవిందంగా జరిగిందనే దానిపై అదికార్లు తెలిపారు.అరట్లకట్టలో గత జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన 16 అర్జీలకు గాను 15 పూర్తి చేసినట్లు తెలిపారు. వీటిలో 4 రేషన్ కార్డులు,మూడు హసింగ్ రుణాలకు,8 పించన్‌లకు వచ్చిన ఆర్జీలు పరిష్కారం అయినాయని తహశీల్దారు విజయశ్రీ తెలిపారు. అయితే మంగళవారం జరిగిన జన్మభూమిలో 25 పించన్‌లకు,58 ఇండ్ల స్ధాలకు,డ్రైనేజీ 1,హౌసింగ్ 2,రేషన్‌కార్డులకు 6,అడంగల్ 1,పట్టా మార్పులు ఒకటి తదితర అర్జీలు అరట్లకట్టలో వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరట్లకట్ట లో కనీసం ఒక్క జన్మభూమి సభ్యులు కూడా హాజరు కాకపోవడం విశేషం,యరమాటి వీరవెంకట సతీష్,గొల్లపల్లి శ్రీనివాస్,మడిపల్లి రోజారాణి,శివల సత్యఆదిలక్ష్మి కనీసం సభకు హాజరు కాలేదని స్ధానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంటే సావిత్రి సత్తిబాబు,ఎంపిటిసి చల్లా వెంకటలక్ష్మి,స్ధానిక నాయకులు హాజరైనారు.అదికార్లు ఏఓ అచ్చా అచ్యుతరావు,వైద్యులు వీరయ్య,ఎంఇఓ కొప్పుల బులికృష్ణవేణి,ఏఇలు రవికుమార్,శ్రీనివాసరెడ్డి,ప్రసాద్,ఎపిఎం సామ్యూల్,ఇతర అదికార్లు పాల్గొన్నారు.

గొడ్డటిపాలెంలో

సర్పంచ్ పలివెల సత్యనారాయణ అద్యక్షతన జరిగిన సమావేశంలో ఎండిఓ కామశాస్త్రి,హౌసింగ్ ఇఇ కె ఆదిసుబ్రహ్మణ్యం,డిఇ కె నాగమణి,దేవాదాయ శాఖ డిప్యూటి కమీషనర్ ఎల్ రమేష్‌బాబు ,ఇతర అదికార్లు పాల్గొని ప్రశంగించారు. ప్రభుత్వం పథకాలు సద్దినియోగం తో పాటు చేపడుతున్న కార్యక్రమాలు వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు గోన ఆంజనేయులు,వాసంశెట్టి లక్ష్మి ,గంజా జయలక్ష్మి హాజరై ప్రజల నుండి వినతులు తీసుకున్నారు. ఈ సందర్బంగా ఉచిత వైద్యాశిబిరాలు,పశువైద్యాశిబిరాలు ఏర్పాటు చేసారు. అంగన్‌వాడీలు పౌష్టిక ఆహారం గూర్చి వివరిస్తూ అమృతహస్తం పై వివరించారు. ముఖ్యంగా సామాజిక సాదికార మిత్రలు ఎక్కువగా ఈ సామవేశాల్లో పాల్గొనడంతో సభ కిక్కిరిసిపోయింది.గొడ్డటిపాలెంలో కొత్తగా 24 పించన్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుల్లిపల్లి శ్రీనివాసరావు,జెడ్‌పిటిసి బుంగా సింహాద్రి,స్ధానిక సర్పంచ్‌లు ,ఎంపిటిసిలు,నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,వైద్యురాలు శివలీల,విఆర్‌ఓ,కార్యదర్శి,ఇతర శాఖల అదికార్లు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

రాజానగరం జనవరి 2, ప్రభాతవార్త

రాజానగరంలో నూతన సంవత్సర వేడులు ఘనంగా నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. స్థానిక జియస్‌ఎల్ మెడికల్ కళాశాల, గైట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యర్థులు నృత్యం చేసి ఆనందంగా గడిపారు. నియోజకవర్గ శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ పార్టీ కార్యాలయంలో ఉండి కార్యకర్తలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుండి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెల్పడానికి కార్యకర్తలు, నాయకులు బారులు తీరారు. ఇదేవిధంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాఉల బచ్చు శ్యామల ప్రసాద్, మండల ప్రజావరిషత్ ఉపాధ్యక్షుడు వంకా మల్లిఖార్జునస్వామి(మల్లిబాబు), జెడ్‌పిటిసి కొల్లం రత్నం, మండల టిడిపి అధ్యక్షుడు గంగిశెట్టి చంటిబాబు, టిడిపి నాయకులు నీలపాల అరవరాజు, నూనె వెంకన్న తదితరులు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధి-సంక్షేమం తెలుగుదేశం లక్ష్యం



చంద్రన్న సంక్రాంతికానుకల కిట్ పంపిణీచేస్తున్న ఎంఎల్ఏ తోట

(మొదటి పేజీ తరువాయి...) త్రిమూర్తులు అన్నారు. ఆయన మంగళవారం కె.గంగవరం మండలంలోని కోటిపల్లి, సుందరపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన జన్మభూమి మావూరు కార్యక్రమాలలో పాల్గొని ప్రసంగించారు.కోటిపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు తనహయాంలోనే చేసామని,ఇక్కడ ఏటిగట్టురోడ్డు తన హాయాంలో నిర్మించగా బోస్ వచ్చిన తరువాత దానిని నడవడానికికూడా వీలు లేకుండా పాడుచేసారని పుష్కరాలకు రూ.30 కోట్ల తిరిగి ఏటిగట్టురోడ్డును అభివృద్ధి చేసామని దీనితో పాటు రేవులోనూ పుష్కరాల సందర్భంగా ఎంతో అభివృద్ధి పరిచామన్నారు. ప్రస్తుతం దీనిని రూ.175 కోట్లతో మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరయ్యాయని ఆయన వివరించారు. దీనితో పాటు కోటిపల్లిలో నిర్మించిన టూరిజం భవనం,హైస్కూల్‌కు అదనపు గదుల నిర్మాణం, వంటి కార్యక్రమాలు చేసామని ఎంఎల్ఏ వివరించారు.విద్యకు తెలుగుదేశం ప్రభుత్వం అధిక ప్రాదాన్యత ఇస్తుందని చదువకునే పిల్లలకు రూ.1200చొప్పున స్కాలర్‌షిప్పులు అందిస్తున్నామని దీనితో పాటుగా విద్యార్దులకు అవసరమైన గదుల నిర్మాణాలకు రూ.4,500 కోట్లు కేటాయించినట్లు ఆయన వివరించారు.రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగా పనిచేసిన పిల్లి సుభాష్‌చంద్రబోస్ దళితులకు చేసిందేమీ లేదని ఇక్కడ కనీసం గురుకుల పాఠశాల ఏర్పాటు చేయలేదని ఇంత వరకూ ఇక్కడ గురుకుల పాఠశాల లేకపోవడంతో 30 కిలోమీటర్లు దూరం వెళ్లి చదువుకుంటున్నారని నేను ద్రాక్షారామలో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాల అందరికీ ఉపయోగపడు తుందన్నారు. తనశాఖలో చేయాల్సిన పనికూడా చేయనిబోసు దళితులకు ఏం చేసారని ఆయన ప్రశ్నించారు. తాను ప్రభుత్వ పథకాలేకాక తను ఆపదలో ఉన్నవారికి వ్యక్తిగతంగానూ సహాయం అందించానని సభలో తెలియచేసారు. అనంతరం కోటిపల్లిలో కొత్తగా మంజూరైన 35 పించన్లను, 5 రేషన్‌కార్డులను ఆయన చేతులమీదుగా అందచేసారు. అనంతరం గ్రామపంచాయితీ తరుపున, ఉపాద్యాయుల తరుపున ఎంఎల్ఏను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల అద్యక్షులు పెట్టా శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు రేవు శ్రీను, బిజెపి నాయకులు కర్రి చిట్టిబాబు, గ్రామ సర్పంచ్ కర్రి నాగవేణి, తహశీల్దార్ ప్రకాశ్‌బాబు, జడ్‌పిటిసి మేడిశెట్టి రవికుమార్, రవ్వా భూషణం, జెఇ టివిఎస్ సూర్యనారాయణ, గ్రామకార్యదర్శి రాయుడు మోహన్‌రావు, రామచంద్రపురం సిఐ.కె.శ్రీధర్‌కుమార్, ఎంపిటిసి రాకడలిల్లీ, రేవు అమ్మాజీరావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి అటవిశాఖ మోకాలడ్డు

మంత్రి దృష్టికి సమస్యను తీసుకొని వెళ్ళటానికి ప్రయత్నాలు

చింతూరు, జనవరి 2, ప్రభాతవార్త

విలీన మండలాల అభివృద్ధికి ఎపి రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు తీవ్రంగా కృషి చేస్తుండగా జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం క్రింద అనేక చోట్ల మంజూరైన రోడ్ల నిర్మాణాలను అటవిశాఖ అధికారులు అడ్డుతగలటంతో మారుమూల గ్రామాల ప్రజలు పాలక ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.60 నుంచి 70 సం॥క్రితం ఉన్న రోడ్లు పాడైపోతె వాటి స్థానంలో వేస్తున్న కొత్త రోడ్లను అటవిశాఖ అడ్డుకోవటం పట్ల విలీన మండలాలకు చెందిన ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను పరిష్కరించాలని హోమ్ మంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళ నున్నారు.ఇప్పటికే నాలుగు మండలాల్లో అనేక చోట్ల రహదారులు,కల్వర్టుల నిర్మాణాన్ని అటవిశాఖ నిలిపివేయటంతో ఆ గ్రామాల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఎలా భాహ్య ప్రపంచానికి వస్తారని దీనిపై హోమ్ మంత్రి స్పందించి సమస్యను పరిష్కరించాలని చింతూరు యంపిపి చిచ్చడి మురళి డిమాండ్ చేస్తున్నారు.అలాగే తునికాక్ బోనస్ చెల్లించాలని,నిలిచిపోయిన రోడ్ల నిర్మాణాన్ని పునరుద్దరించాలని ,పంట భూముల్లో నుండి కందకాలు తవ్వుతున్నారని,భూములకు ఇబ్బంది లేకుండా కందకాలు తవ్వేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.దీనిపై మంత్రికి మోమోరాండం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నియోజకవర్గానికి 4వేలు ఫించన్లు

(మొదటి పేజీ తరువాయి...) ప్రభుత్వ లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అన్నారు. మంగళవారం ప్రారంభమైన ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం మొట్టమొదటిగా శరభవరం రామాలయం వద్ద సర్పంచ్ లోతా లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజ ేశ్వరి మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గానికి నూతనంగా 4వేలు పించన్లు మంజూరైనాయని అన్నారు. రేషన్‌కార్డులు, జాబ్‌కార్డులు లేనివారు అర్జీలు పెట్టుకోవాలని సూచించారు. ప్రభుత్వపథకంలో మంజూరైనయిళ్ళు, వ్యక్తిగత మరుగుదొడ్లు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. అరకు పార్లమెంట్ పరిధిలో గల ఏడు గిరిజన నియోజక వర్గాలకు డిఆర్‌డిపోలు ద్వారా కిరోసిన్ ఇవ్వడానికి సియం చంద్రబాబు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే రాజేశ్వరి వెల్లడించారు. ఐదో విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దినేష్‌కుమార్ అన్నారు. శరభవరం పంచాయతీ సర్పంచ్ లోతా లక్ష్మణరావు మాట్లాడుతూ శరభవరం- అప్పన్నపాలెం గ్రామాలను కలుపుతూ రూ.80 లక్షలు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు, టాటాట్రస్టు ద్వారా నూతనంగా ప్రారంబించిన లక్షాదికారి రైతు అనే కార్యక్రమానికి శరభవరం పంచాయతీని ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. శరభవరం, దాకరాయి గ్రామాలల్లో త్రాగునీటి పథకాలు, అప్పన్నపాలెం చేతిపంపు కావాలని సర్పంచ్ లక్ష్మణరావు అన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్‌లో భాగంగా రూ.1.50లక్షలు పథకంలో 4 యిళ్లు, గ్రామీణ పథకం రూ.2లక్షలుల్లో 30 యిళ్లకు 28 యిళ్లు వివిద దశలల్లో నిర్మాణ పనులల్లో ఉన్నాయని హౌసింగ్ ఏఇ చలపతి తెలిపారు. 2018-19సం.లో భాగంగా 30 యిళ్లు మంజూరు కాగా 28 యిళ్లు వివిద దశలల్లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిన పివిటీజి యిళ్ళు పూర్తి కావడానికి ఒక్కో ఇంటికి రూ.25 వేలు మంజూరు చేస్తున్నట్లు చలపతి వివరించారు. శరభవరం పంచాయతీలో గల పొలాలల్లో 10 మట్టినమూనా సేకరించి భూసార పరీక్షలు నిర్వహించినట్లు ఆత్మ బిటియం నీలి బాబూరావు తెలిపారు. పొలం పిలుస్తోందిరా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయసాగులో నూతన పద్దతులుపై అవగాహన కల్పిస్తున్నామని బాబూరావు అన్నారు. ఎటిడబ్ల్యుఓ ఆకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన సంక్షేమవిద్యలో భాగంగా రాజవొమ్మంగి మండలంలో విద్యాలయాలల్లో చదువుతున్న 2వేల మంది గిరిజన విద్యార్ధులకు 325 మందికి వివరాలు ఇంకా ఆన్‌లైన్ చేయాల్సి ఉందని అన్నారు. దోమతెరలు ప్రతీ ఒక్కరూ వినియోగించాలని, దోమలు మందు పిచికారీ చేయడానికి ప్రతీ కుటుంబం వైద్యసిబ్బందికి సహకారం అందించాలని రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యాధికారి డా.వంశీ, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ స్వామిబాబు వివరించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, ప్రభుత్వ పథకంలో యిళ్లు నిర్మాణానికి అవసరమైన యిసుక, రాయి అడవి నుండి తెచ్చుకోవడానికి అభ్యంతరాలు చెబుతున్నారని గిరిజనులు పిఓ దృష్టికి తెచ్చారు. వాల్మీకి సర్టిపికెట్లు లేక విద్య ఆటంకంతో బాటు, చాలామంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నామని పిఓ దినేష్‌కుమార్‌కు అర్జీ ఇచ్చారు. స్పెషల్‌డ్రైవ్‌లో సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్ శ్రీనివాస్‌కు పిఓకు సూచించారు. రాజవొమ్మంగి మండలకేంద్రంలో బస్టాండ్ వద్ద షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్నారని వైయస్ఆర్ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు, స్రీమంతం కార్యాక్రమాలు నిర్వహించారు. వెలుగు ఏపియం నీలి సూరిబాబు ఆద్వర్యంలో 50 స్కాలర్‌షిప్‌లు ఎమ్మెల్యే, పిఓ, సబ్‌కలెక్టర్ పంపిణీ చేసారు. వృద్ధులు అర్హులైనా వయస్సు ఆధార్‌లో సరిపోక పించన్లు ఇవ్వడం లేదని జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ పిఓ దృష్టికి తెచ్చారు. కొండపల్లి గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం సర్పంచ్ పి.వివేకానందవిద్య అద్యక్షతన జరిగింది. సాగునీటి ప్రాజెక్టు కావాలని గిరిజనులు సబ్‌కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అంగన్వాడీ కేంద్రంలో మరుగుదొడ్డి లేకపోవడంపై సబ్‌కలెక్టర్ డా.వినోద్‌కుమార్ సిడిపిఓ రాఘవులును అడగటం జరిగింది. పించన్లు కావాలని వృద్ధులు అర్జీలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దినేష్‌కుమార్, ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, సబ్‌కలెక్టర్ డా.వినోద్‌కుమార్, శరభవరం సర్పంచ్ లోతా లక్ష్మణరావు, కొండపల్లి సర్పంచ్ పి.వివేకానందవిద్య, యంపిటిసి దంతులూరి సుందరలక్ష్మి, జెడ్‌పిటిసి కోసూరి బుజ్జిచిన్నాలమ్మ, సొసైటీ అద్యక్షులు గణజాల తాతారావు, వైస్‌యంపిపి దంతులూరి శివరామచంద్రరాజు, యంపిపి కలింకోట నూకరత్నం, యంపిడిఓ కట్టుపల్లి రాజవిజయ, తహశీల్దార్ జె.శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి రాబర్ట్‌పాల్, ఎటిడబ్ల్యుఓ ఆకుల వెంకటేశ్వరరావు, వెలుగు ఏపియం నీలి సూరిబాబు, ఉపాధిహామీ ఏపిఓ అప్పలరాజు, ట్రైబుల్ వెల్ఫేర్ డిఇ డేవిడ్‌రాజు, ఏఇ ప్రవీణ్, ఐసిడియస్ సిడిపిఓ గూడపాటి రాఘవులు, సూపర్‌వైజర్ గుండారి వీరయ్యమ్మ, పశువైద్యాధికారి డా.చైతన్య, హౌసింగ్ ఏఇ చలపతి, జిసిసి మేనేజర్ జోరంగి వెంకట్రావు, రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యాధికారి డా.వంశీ, ట్రాన్స్‌కో ఏఇ సుధాకర్, పంచాయతీరాజ్ ఏఇ రవితేజ, విఆర్వో రామదాసు, మండల వ్యవసాయశాఖ బిటియం నీలి బాబూరావు, సర్పంచ్ గొల్లపూడి పెద్దిరాజు, బొడ్డు రాంబాబు, తోలాటి దుర్గాప్రసాద్, యంపిటిసి మాతిరెడ్డి సోమినాయుడు, దాట్ల వెంకటేష్‌రాజు, రాజవొమ్మంగి ఎస్సై శనగశెట్టి రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు.

పోలవరం, పుష్కరకాల్వల మట్టి యధేచ్ఛగా తవ్వకాలు



లారీలతో భారీగా తరలిస్తున్న పోలవరం కాల్వ మట్టి

(మొదటి పేజీ తరువాయి...) పెద్ద ఏత్తున్న మట్టి మాఫీయా చేస్తున్నారు. అదేవిధంగా ఎవరైన బయటి వ్యక్తులు మట్టి కాంట్రాక్టు చేస్తే వారిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదే చేసి వారి వద్ద నుంచి కొంత మంది మీడియా ప్రతినిధులు సొమ్ములు వసూ్ల చేసుకుంటున్నారు.ఎవరె నోటి నుంచై వచ్చే ఒకే ఒక్క బహిరంగా రహాస్య సమాచారం ఇది...కావున రెవేన్యూ అధికారులు, ఇరిగేషన్, పుష్కరా, పోలవరం అధికారులు ఇకనైన స్పందించాలని పలువురు కోరుతున్నారు.

జోరుగా అక్రమ లేవుట్‌లు-పట్టించుకోని అధికారులు

జగ్గంపేటలో అక్రమార్కుల అడ్డాగా మారిందని పలువు విమర్శకులు ప్రజల నుండి సర్వత్రా వినిపిస్తున్నాయి. జగ్గంపేటలో ఆక్రమ లేఅవుట్లు అనధకార గ్రావెల్ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్న కొందరు అధికారులు పట్టించుకోవడం లేదన్నన ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణ పరిదిలో వివిద ప్రాంతాలలో వ్యవసాయ భూములను కొనుగోలు చేసిన రియాల్టర్ లు ఎటువంటి అనుమతులు లేకుండా లే అవుట్‌లుగా మార్పు చేసి సైటులుగా విభజించి జోరుగా అమ్మకాలు సాగిస్తున్నారు. కావున సంబందిత అధికారులు దృష్టి సారించి తక్షనం అనుమతులు లేని లేఅవుట్లును మూసి వేసి వారిపై కేసులు నమోదు చేయాలని పలువురు కొరుతూన్నారు.

గ్రామాలలో ఘనంగా జన్మభూమి ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి...) ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కంటే టి.డి.పి ప్రభుత్వ హయాంలో ఎక్కువ అభివృద్ధి జరిగిందని, ప్రజలు వారికి కావలసిన వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలపై అందజేసిన దరఖాస్తులపై చర్యలు తీసుకుని అర్హులైన వారికి వెంటనే న్యాయం జరిగేలా చూస్తామని తెలియజేసారు.ముఖ్యమంత్రిగారి సందేశాన్ని చదివి వినింపించి ఆహుతులందరిచేత ప్రతిన చేయించారు. సీమంతాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. విరవలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మట్లాడారు. ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా రేషన్ షాపుల వద్ద బయోమెట్రిక్ విధానంలో లబ్ధిదారులు వేలిముద్రలుపడక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకురాగా తక్షణమే చర్యలు తీసుకోవాలని స్ధానిక తహశీల్ధార్‌ను ఆధేశించారు. ఉపాదికూలీ జాబ్‌కార్డులను పంపిణీ చేసారు. చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా రేషన్ షాపుల వద్ద బయోమెట్రిక్ విధానంలో లబ్ధిదారులు వేలిముద్రలుపడక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకురాగా తక్షణమే చర్యలు తీసుకోవాలని స్ధానిక తహశీల్ధార్‌ను ఆధేశించారు. ఉపాదికూలీ జాబ్‌కార్డులను పంపిణీ చేసారు. ఉపాదికూలీ జాబ్‌కార్డులను పంపిణీ చేసారు. చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పార్డీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబును బలపరచండి

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



సింగంపల్లిలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



సింగంపల్లిలో జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

రంగంపేట, జనవరి 2, ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబును బలపరచండని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం రంగంపేట మండలంలో గల సింగంపల్లి గ్రామంలో 5 వ విడత జన్మభూమి కార్యక్రమంలో అయన ముఖ్యతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా తమ గ్రామంలోనే ప్రజా ప్రతినిధులకు, అధికారులకు నేరుగా తమ సమస్యలను తెలియజేయడం మరియు సమస్యల పరిష్కరించడం కోసమే జన్మభూమి -మాఊరు కార్యక్రమంను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాల నుండి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందన్నారు. రాష్ట్రం సుమారు 16వేల 200 కోట్ల రూపాయల లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామిల మేరకే రైతురుణ మాఫీలు, డ్వాక్రా సంఘాల రుణమాఫీలు 5 విడతలలో చేయడం జరిగిందన్నారు. అలాగే గతంలో ఉన్న పింఛన్లు 5 రెట్లు ఎక్కువగా పెంచి 1000 రూపాయలు మరియు వికలాంగులకు 1500 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. చంద్రన్న భీమా, కార్పోరేట్ వైద్యంలాగే ఎన్‌టిఆర్ వైద్యం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం వైద్య, విద్య, వ్యవసాయాలకు పెద్దపీట వేస్తుందన్నారు. సింగంపల్లి గ్రామంలో ఏ ప్ర భుత్వం చేయని విధంగా 1 కోటి 24 లక్షల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పథకాలు చేసామని, ఇంకా చేయవలిసిన పనులకు నిధులు మంజూరు చేస్తామన్నారు. గతంలో 4 వ విడత జన్మభూమిలో ఇచ్చిన దరఖాస్తులు మొత్తం 60 ఇచ్చారని వాటిలో 37 పింఛన్ల కొరకు, 22 రేషన్ కార్డుల కొరకు, 1 వ్యక్తిగత మరుగుదొడ్డు కొరకు అందాయని, వాటిలో 53 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందన్నారు. 7 ఫించన్లు ఇంకా మంజూరు చేయవల్సి ఉందన్నారు. ముందుగా మండల స్థాయి అధికారులందరూ తమ తమ శాఖల పనితీరును ప్రజలకు తెలియజేసారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమశాఖ ద్వారా అమలు చేస్తున్న

సంక్షేమ పథకాలు తెలియజేసే బ్రోచర్ విడుదల

ఎస్సీ, బిసీ కార్పోరేషన్‌ల రుణాలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అన్నప్రాసం చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్‌ఛైర్మన్ పెండ్యాల నళినీకాంత్, ఎంపీపీ నీలపాల నాగసత్యవీరవేణి, , పీహెచ్‌సీ కమిటీ ఛైర్మన్ నీలపాల త్రిమూర్తులు, మండల టిడిపి అధ్యక్షుడు ఎలుగుబంటిసత్తిబాబు, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు సత్తి దేవానందరెడ్డి, ఉపాధ్యక్షుడు పేపకాయల వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ పులుగుల రాజు, మండల ప్రత్యేకాధికారి పెద్దాపురం డిఎల్‌పివో ఎం.నాగలత, ఇన్‌చార్జి ఎంపీడీవో విజయభాస్కర్, తహాశీల్దార్ ఎం.కృష్ణమూర్తి, ఎంఈవో శ్రీనివాసరావు, ఉపాధి ఎపివో జివి రమణ కుమార్, ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరావు, ఎవో గౌరిదేవి, పీహెచ్‌సీ డాక్టర్ పి.లక్ష్మీదేవి, వెటనరీ డాక్టర్ సుప్రియ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, ఎస్సీ హాస్టల్‌వార్డెన్ పి.సాల్మన్‌రాజ్, గ్రామ కార్యదర్శి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్



సీతారాంపురంలో జన్మభూమి కార్యక్రమంలో
మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెందుర్తి

రాజానగరం, జనవరి 2, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాజానగరం శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ అన్నారు. మండలంలో తూర్పుగోనుగూడెం, సీతారాపురం గ్రామాలో జన్మభూమి-మన ఊరు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. దీనిలో ఎమ్మెల్యే పెందుర్తి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధికి కృషి చేస్తున్నారని దీనికి సహారం అందించాలని కోరారు. పథకాలను ప్రజలకు వివరించారు వీటిని తీసుకుని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమలో జెడ్‌పిటిసి కొల్లం రత్నం, మండల టిడిపి అధ్యక్షుడు గంగిశెట్టి చంటిబాబు, మార్కెట్ కమిటీ సభ్యుడు నూనె వెంకన్న, సీతారాంపురం గ్రామ సర్పంచ్ పలివెల వీరసత్యనారయణ, ఎంపిటిసి మందాల సత్యనారాయణ, విద్యా శాఖాధికారి ఝాన్సీ రాణీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సహకారంతో లాభాల బాటలో డిసిసిబి

-పదవీకాలం పెంపుకోరుతూ మంత్రులకు వినతి

-ప్రత్తిపాడులో డిసిసిబి ఛైర్మన్ల సమావేశం



ఉపముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను
విన్నవించుకుంటున్న పలు జిల్లాల డిసిసిబి ఛైర్మన్లు

ప్రత్తిపాడు, జనవరి 02, ప్రభాతవార్త

రాష్ట్రం విడిపోయిన తరువాత డిసిసిబి ఆర్థికంగా పుంజుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం మరుపురానిదని, దానివలనే రాష్ట్రంలో 13 డిసిసిబిలు లాభాల బాటలో పయనిస్తున్నాయని ఛైర్మన్లు పేర్కొన్నారు. మంగళవారం ఆప్కాబ్ ఉపాధ్యక్షులు వరుపుల జోగిరాజు (రాజా) నివాసంలో పలు జిల్లాల డిసిసిబి ఛైర్మన్లు సమావేశమయ్యారు. ఈ సందర్భముగా డిసిసిబి ఛైర్మన్లు మాట్లాడుతూ రాష్ట్రంలో డిసిసిబి లు లాభాల బాటలో పయనించేందుకు సహకరింనందుకు కృతజ్ఞత పూర్వకంగా రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్పలను కలిసి కృతజ్ఞతలు తెలియజేసినట్లు డిసిసిబి ఛైర్మన్లు తెలిపారు. డిసిసిబి ఛైర్మన్ల పదవీకాలం ముగుస్తున్నందున పదవీకాలాన్ని పొడిగించాలని వారిని విజ్ఞప్తి చేసామని, సమావేశంలో చర్చించిన తదితర అంశాలను మంత్రులుదృష్టికి తీసుకువెళ్ళినట్లు తెలియజేసారు. సమావేశం అనంతరం ప్రత్తిపాడులో వరుపులరాజా నివాసంలో ఉపముఖ్యమంత్రి చినరాజప్పను కలిసిన అనంతరం ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడును కలిసేందుకు తరలివెళ్ళారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే జన్మభూమి లక్ష్యం

జిల్లా పరిషత్తు ఛైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్తు ఛైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్



రైతు రుణామాఫీ పత్రాలు అందజేస్తున్న ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్

జగ్గంపేట, జనవరి 2, ప్రభాతవార్త

అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే జన్మభూమి లక్ష్యమని జిల్లా పరిషత్తు ఛైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. జగ్గంపేట మండలంలోని మంగళవారం నుంచి ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమానికి ఉదయం మండలలోని గోల్లలగుంట, మధ్యాహ్నం గుర్రప్పాలంఎ గ్రామాలలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా పరిషత్తు ఛైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జగ్గంపేట ఎంపిడివో వాసుదేవరరావు అధ్యక్షతన అధికారులు గ్రామంలో జన్మభూమి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముందుగా గొల్లలగుంటలో అధికారులకు నాయకులకు జన్మభూమి కమిటి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనతరం గుర్రప్పాలం గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాని నిర్వహించారు. ఈసదర్భంగా జిల్లా పరిషత్తు ఛైర్మన్ నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కొసం జన్మభూమి మా ఊరు కార్యక్రమానకిఇ ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను తాహాశీల్ధర్ ఎల్ శివమ్మ ఆధ్వర్యంలో నవీన్ కుమార్ చేతుల మీదుగా అబ్ధిదారులకు అందజేశారు. చంద్రన్న కానుకలు, రేషన్ సరుకులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గుడెల రాణీ, వై ఎస్ ఎంపిపి మారిశెట్టి భద్రం, ఆన్నవరం ట్రస్టుబొర్డు సభ్యులు కొత్త కొండబాబు, కొండ్రోతు గుర్రయ్య, డేగల సత్యనారాయణ, జగ్గంపేట తాహాశీల్ధర్ ఎల్ శివమ్మ, అన్ని మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కారానికే జన్మభూమి


మండపం గ్రామంలో జన్మభూమి
కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

కత్తిపూడి, జనవరి 02, ప్రభాతవార్త

గ్రామలలో నెలకొన్న ప్రజాసమస్యలు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరించేందుకే జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎమ్‌పిపి బద్ది మణిరామారావు అన్నారు. శంఖవరం మండలంలోని మండపం గ్రామంలో 5వ విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భముగా సర్పంచ్ చాగంటి బేబి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా బద్ది మణిరామారావు మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పరిపాలన అందిస్తుందని,అన్ని శాఖల అధికారులను ప్రజలముందుకు తీసుకువచ్చి ఆయా గ్రామాల సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి- మా ఊరు కార్యక్రమం వేదికగా పనిచేస్తుందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఎన్‌టిఆర్ భరోసా, రేషన్ కార్డులు,రుణాలు మంజూరుచేయడం జరుగుతుందని,ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్‌పిడిఓ శ్రీను మాట్లాడుతూ నేడు నిర్వహిస్తున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో కుటుంబసంక్షేమం,సమాజం అభివృద్ధి వంటి అంశాలను తెలియజేసారు. అనంతరం జన్మభూమి ప్రత్యేక అధికారి,ఉద్యానశాక ఏడి జన్మభూమి- మా ఊరు కార్యక్రమం విశిష్టతను తెలియజేసారు. తొలుతుగా ప్రతిజ్ఞ చేయించి జన్మభూమిపై చంద్రబాబు సందేశాన్ని తెలియజేసారు. అంగనవాడీ సిబ్బంది పోషకాహారం పదార్థాలు ప్రదర్శించిగా వైద్యసిబ్బంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు సుజాత,బద్దిరామారావు,వెలుగు ఏపిఎమ్ శ్రీనివాసు, జెడ్‌పిటిసి బచ్చల గంగ, చంద్రశేఖర్,నాగేశ్వరరావు,గార్డు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం


జన్మభూమి-మాఊరులో లబ్దిదారులతో ఎమ్మెల్యే వర్మ

యు కొత్తపల్లి, జనవరి 2, ప్రభాతవార్త

ప్రజలకు సేవలు అందించడంలో అదికారులు జవాబుదారీదనంగా వ్యవహరిస్తున్నారని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్‌విఎస్‌ఎన్ వర్మ అన్నారు.మంగళవారం రమణక్కపేట,శ్రీరాంపురం పంచాయితీలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అదికారి రామ్మోహనరావు అధ్యక్షత వహించగా పిఠాపురం ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా విచ్చేసారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఈ ప్రభుత్వంలో సామాన్యమానవుడికికూడా వెసులుబాటువుంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరు నిర్మించు కునేందుకు ప్రభుత్వం సొమ్ములు అందిస్తుందన్నారు.గృహ నిర్మాణాలపై గత ప్రభుత్వం చేసిన తప్పుతడకలను విమర్శించారు ఇకపై అర్హత కల్గిన ప్రతి లబ్దిదారునికి గృహరుణాలను మంజూరు చేయాలన్నారు.ఇలా ప్రతి శాఖాదికారులు ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందించే సేవలను తెలియయచేసారు. ఇప్పటివరకు దమ్ములు చేయనివారు వెదజల్లే పద్దతిద్వారా సేద్యంచేసుకోవాలని విత్తనాలను 24 గంటలపాటు నానబెట్టాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై ఆయిల్ మిషన్ల పంపిణీ చేస్తుందన్నారు. నోడల్ అదికారి వద్దకు పించన్లు రావడంలేదని పలువురు వృద్దులు మొరపెట్టుకున్నారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి బత్తులచైతన్యరాజేష్‌కుమార్,ఎమ్‌పీపి పిర్ల సత్యవతి,వైస్ ఎమ్‌పీపి అనిశెట్టి సర్పంచ్‌లు మేరుగు ఆనందరావు,గింజాల సత్యరత్నం నీటిసంఘం ఛైర్మన్ పెనుమళ్ల కృష్ణారెడ్డి ఎమ్‌పిడిఒ నారాయణమూర్తి తహసీల్దారు రత్నకుమారి,కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి,మోహనచౌదరి,హౌసింగ్‌ఎఇ రాజు,మండల విద్యాదికారి కోటిఅబ్బులు మండల ఇంజనీర్ ,వైద్యులు ,వెలుగు ఎపిఎమ్ వీరవేణి,విష్ణుమూర్తి, సిసి తౌడు విఆర్‌ఓలు ,అంగన్‌వాడీ,ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలన సంక్షేమం పథకాలు రాచబాట : ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు


జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు

కాజులూరు.జనవరి 2,ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలన సంక్షేమ పథకాలకు రాచబాటగా నిలుస్తుందని రామచంద్రాపురం ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మంగళవారం కాజులూరు మండలం గొల్లపాలెంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమలో సర్పంచ్ వడ్డి సత్యవతి వెంకటరమణ అద్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే తోట మాట్లాడుతూ ప్రజలకు నూతన సంవత్సరంలో సుభాలు జరగాలని, చంద్రన్న కానులకు అందించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ప్రతి అదికారి కష్టపడి పనిచేస్తున్నారని వారి కష్టానికి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపాలెం టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయగా ఎంపిపి యాళ్ల కృష్ణారావు,జెడ్‌పిటిసి యాళ్ల సూర్యప్రకాశ్క్ష,సత్తి శ్రీరామరెడ్డి,సత్తి గంగా దేవి,పుష్ప ,ఎంపిడిఓ సిహెచ్ నరసారావు,దీక్షజక్సీ ర్ కార్యదర్శి కోటేశ్వరరావు,విఆర్‌ఓ ఎనివాస్ నాయకులు అదికార్లు పాల్గొన్నారు.

జన్మభూమి మాఊరు సమస్యలు పూర్తి పరిష్కారం

ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ,జనవరి 2,ప్రభాతవార్త

జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో బాగంగా మంగళవారం కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,కాకినాడ మేయర్ సుంకర పావని పలు డివిజన్‌ల్లో పాల్గొని ప్రసంగించారు. ఉదయం 4,5,6 డివిజన్‌లలో పర్యటించగా,మద్యహనం 7,8 డివిజన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొని స్దానిక సమస్యలుపై అర్జీలు స్వీకరించారు. ముఖ్యంగా సంక్షేమ అబివృద్ది కార్యక్రమాలు నేరుగా ప్రజలకు అందించే జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవలని తెలిపారు. రేషన్‌కార్డులు,పించన్‌లు, ఎస్సీ,బిసి ఓసి కార్పోరేషన్‌లు రుణాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ కె శివపార్వతి, తహశీల్దారు సుబ్రహ్మణ్యం, అదికార్లు, నాయకులు సుంకర తిరుమలకుమార్, కార్పోరేటర్‌లు నల్లమిల్లి సుఖిత, బండి సత్యనారాయణ, అంబటి క్రాంతి, అడ్డూరి వరలక్ష్మి,అంబటి చిన్నా, వడివెల దాలమ్మ, గణేష్,కేబి ఎంఎ తాజుద్దీన్, వైవివి రమణ, ఐసిడిఎస్ సావిత్రి, తదితర్లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి చెస్ పోటీలకు ద్రాక్షణ్య ఎంపిక



క్రీడాకారుని అభినందిస్తున్న మోడల్‌స్కూలు సిబ్బంది

కత్తిపూడి, జనవరి 02, ప్రభాతవార్త

మండలకేంద్రమైన శంఖవరంలో గల మోడల్‌స్కూలు విద్యార్దిని జాతీయస్థాయి చెస్‌పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మి తెలిపారు. మంగళవారం ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్ధిని అభినందించారు. పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న కె. వెంకట ద్రాక్షణ్య ఇటీవల కాకినాడలో రాయ్ చెస్ అకడామి ఆధ్వర్యంలో జిల్లా చెస్ అకాడమీ నిర్వహించిన పోటీలలో ఆమె ప్రథమ స్ధానంలోనిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. రాష్ట్రస్థాయిలో విశాఖలో అండర్ 14 విభాగంలో జరిగిన పోటీలలో ఆమె గెలుపొంది ఆంధ్రప్రదేశ్ ఓపెన్ చెస్ చాంఫియన్ గా నిలిచారన్నారు. ఈ సందర్భముగా ఆమెకు అందజేసిన కప్పు.ప్రసంసాపత్రాన్ని ప్రదర్శించారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని కీడ్రలలో ప్రథమ స్థానంలో నివాలని ఉపాధ్యాయసిబ్బంది కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, కిరణ్, సంధ్య, గీత, పద్మజ, సౌమ్య, శైలజ, దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి రూ.1.80 లక్షలు మంజూరు

జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు


లబ్దిదారులకు పాస్‌బుక్‌లు పంపిణీ

ప్రత్తిపాడు, జనవరి 02, ప్రభాతవార్త.

మండలంలోని పోతులూరు,వాకపల్లి,శాంతి ఆశ్రమం రహదారిన నిర్మాణానికి రూ.1.80లక్షలు నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే రహదారి నిర్మాణపనులు చేపట్టనున్నట్లు ప్రత్తిపాడుఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. మంగళవారం పోతులూరు,వాకపల్లి,యుజుపురం గ్రామాల్లో గ్రామసర్పంచ్‌లు పంచాది సూర్యాకాంతం,రొంగల నాగేశ్వరరావు,మోటుకూరి కృష్ణవేణి అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ఎమ్‌పిడిఓ వెంకటాచలం నిర్వహించారు. వాకపల్లి లో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు,ఎమ్మెల్సీ అంగురి లక్ష్మికుమారి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కారమే ధ్యేయంగా జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని అర్హులైన ప్రతిఒక్కరికి ఎన్‌టిఆర్ భరోసా,రేషన్ కార్డులు,రుణాలు మంజూరుచేయడం జరుగుతుందని,ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ప్రత్యేక అధికారి జ్యోతి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు,ఎంపిపి బత్తుల లోవకుమారి నాగార్జున,ఎఎమ్‌సి ఛైర్మన్ కొమ్ముల కన్నబాబు,టిడిపి మండల అధ్యక్షలు గొంతిన సురేష్,ఒట్టికోళ్ళ కృష్ణ సత్యనారాయణ,పంచాది వీరబాబు,ఎపిఓ కొండలరావు,వ్యవసాయాధికారి రాజేష్,ఎంఇఓ రాజుబాబు,ఎలక్ట్రికల్ ఎయి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారమే జన్మభూమి-మాఊరు లక్ష్యం

సామర్లకోట, జనవరి 2, ప్రభాతవార్త

వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు కృషిచేస్తూ ప్రజలకు జవాబుదారీగా ఉండే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని మున్సిపల్ ఛైర్‌పర్శన్ మన్యం పద్మావతిచంద్రరావు అన్నారు. సామర్లకోట మున్సిపాలిటీలో మంగళవారం స్థానిక 2,4,5,1,29 వార్డుల్లో జన్మభూమి-మాఊరు గ్రామ సభలను మంగళవారం ఘనంగా ప్రారంబించారు. మున్సిపల్ కమీషనరు సిహెచ్ వెంకటేశ్వర్రావు అధ్యక్షతన స్థానిక బ్రౌన్‌పేట డా.అంబేత్కర్ పార్కులోనూ, లారీస్టాండు వద్దగల బిబిఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించిన గ్రామసభల్లో తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించిన ప్రత్యేక ప్రతిజ్ఞ, జన్మభూమి కార్యక్రమాల ఆవశ్యకతలను ప్రత్యేక ఎల్ఇడి స్కీన్‌లపై ప్రధర్శించి వివరించారు. అనంతరం ఛైర్‌పర్శన్ పద్మావతి చంద్రరావు మాట్లాడుతూ పట్టణంలో సిసిరోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం, ఎల్ఈడి వీది దీపాలు, ఇంటింటా చెత్త సేకరణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, రక్షిత త్రాగునీరు వంటి సధుపాయాలను కల్పించి సమస్య రహిత పట్టణంగా తీర్చి దిద్దిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, మున్సిపల్ కమీషనరు తదితరులు మాట్లాడి జన్మభూమి కార్యక్రమాల ద్వారా ఏమైనా ఇబ్బందులుంటే దానికి ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలుపుతూ జన్మభూమి గ్రామసభల ప్రాదాన్యతలను వివరించారు. కాగా ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో దాత ఎలక్ట్రికల్ కాంట్రాక్టరు రాజాల శ్రీను సహకారంతో సామూహిక అన్నప్రాసన కార్యక్రమాలను, పోషకాహార పంపిణీ కార్యక్రమాలను ఛైర్‌పర్శన్ పద్మావతిచంద్రరావు తదితరుల చేతులమీదుగా నిర్వహించారు. అలాగే వార్డుల్లో కొత్తగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ చేసారు. కాగా తొలిరోజు నిర్వహించిన 5 వార్డుల్లోని గ్రామ సభల్లో 252 ధరఖాస్తులు, రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, వంటిసమస్యలపై ప్రజలనుంచి ధరఖాస్తులు రాగా వాటిని అధికారులు నమోదు చేసారు. ఈ కార్యక్రమంలో ఇంకా మున్సిపల్ వైస్‌ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, తెదేపా రాష్ట్ర ప్రచార కార్యదర్శి మన్యం చంద్రరావు, తెదేపా పట్టణాధ్యక్షులు అడబాల కుమారస్వామి, కౌన్సిలర్లు బడుగు శ్రీకాంత్, జిల్లా మానవహక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ, ఆయా వార్డుల కౌన్సిలర్లు పిల్లాడి సత్యవతి, పితాని సూర్యనారాయణ, జుత్తుక సుబ్బలక్ష్మి, పాగా శిరీషా, కరంకం గోపాలం, ఎస్ఐ ఎల్ శ్రీను, పలువరు పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, ఐసిడిఎస్ అర్బన్ సిడిపివో పద్మావతి, సూపర్‌వైజర్లు బాలా త్రిపుర సుందరి, సిబ్బంది, హౌసింగు ఎఇ ఎల్ శ్రీనివాసు, పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, అంగన్వాడీలు, అధిక సంఖ్యలో వార్డుల్లోని ప్రజలు పాల్గొన్నారు.

సమాజ సేవా కార్యక్రమాలను ప్రోత్సహించాలి

సామర్లకోట, జనవరి 2, ప్రభాతవార్త

సమాజంలో పేదలకు సేవచేసే సమాజ సేవా పరులను ప్రోత్సాహించాలని వైసీపి పెద్దాపురం నియోజక వర్గ ఇన్‌చార్జి తోట సుబ్బారావు నాయుడు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్(చిన్ని)లు అన్నారు. స్థానిక పిఠాపురం రోడ్డులో మంగళవారం స్థానిక బ్రౌన్‌పేటకు చెందిన శ్రీరూపిణి ఎలక్ట్రికల్ వర్క్స్ కాంట్రాక్టరు పిట్టా సత్యన్నారాయణ కుటుంబం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల్లో బాగంగా పేదలకు, కార్మికులకు దుస్తుల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిఏటా నిర్వహించే సేవా కార్యక్రమాల్లో బాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెదేపా నాయకులు, వైసీపి నాయకులు తోటలు విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ ఎంతో ధనవంతులై ఉంచి చేయలేని ఇలాంటి సేవా కార్యక్రమాలను చిన్న కాంట్రాక్టరు అయిన సత్యన్నారాయణ క్రమం తప్పకుండా ప్రతిఏటా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉన్నంతలో పేదలకు సహాయం చేయడం ప్రతివారు అలవాటు చేసుకోవాలన్నారు. అది ఎలాంటి సేవైనా వారిని ప్రతివారూ ప్రోత్సహించాలన్నారు. కాగా కార్యక్రమంలో అంతర్జాతీయ వర్తమానికులు డా. ఈలి సత్యసువార్తరాజు పాల్గొని దైవ సందేశాన్నందించారు. ఇంకా కార్యక్రమంలో ట్రాన్సకో ఎడిఇ రఘురాజ్, బాప్టిస్టు ఫీల్డ్ కౌన్సిల్ అధ్యక్షులు రెవ. రాజు, రెవ.జాన్‌లు పాల్గొని మాట్లాడారు. అనంతరం 100 మంది వృద్దులకు చీరలు, దుప్పట్లు, మరో 100 మంది ఎలక్ట్రికల్ కార్మికులైన దంపతులకు నూతన వస్త్రాలను పంపిణీ చేసి వారికి విందు కార్యక్రమాన్ని అతిధుల చేతలమీదుగా చేపట్టారు. ఇంకా ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎడిఎ రఘురాజ్, ఎఇలు సుధాకర్, ఈశ్వరప్రసాద్, కృష్ణ, వీరభద్రరావు, తెదేపా నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, భీమేశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కంటె జగదీష్, అందుగుల జార్జి చక్రవర్తి, వైసీపి నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, కాళ్ళ లక్ష్మీనారాయణ, సల్లూరి కళ్యాణ్, రిటైర్‌ప్రధానోపాద్యాయులు జివి రాఘవ టి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ వైఎస్సార్ స్వీట్లు

కౌన్సిల్ ప్రతిపక్ష నాయకులు ఆవాల ఔదార్యం

సామర్లకోట, జనవరి2, ప్రభాతవార్త

గడపగడపకు వైఎస్సార్ పార్టీ కార్యక్రమం మాదిరిగా మరో అడుగు ముందుకేసి సామర్లకోట మున్సిపాలిటీకి చెందిన కౌన్సిల్ ప్రతిపక్ష నాయకులు 10 వార్డు వైసీపి కౌన్సిలరు అయిన ఆవాల లక్ష్మీనారాయణ వినూత్న రీతిలో గడప గడపకూ మిఠాయి ప్యాకెట్టు పంపిణీ చేసి ఆయన సేవా ఔధార్యాన్ని కనపరిచారు. 2018 నూతన సంవత్సరం శుభాకాంక్షలను వార్డు ప్రజలకు చెబుతూ ఈ వినూత్న కార్యక్రమాన్ని ఆయన మంగళవారం చేపట్టారు. వార్డు ప్రజలతో పాటు పట్టణ పరిదిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఈ స్వీట్ ప్యాకెట్లను పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆవాల తెలిపారు. వార్డులోని ప్రతి ఇంటినీ ఆయన సందర్శించి కుటుంబాలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపి ఒక స్వీట్ ప్యాకెట్‌ను పంచి వార్డు ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన నాయకులు బాబూరావు, యువత పాల్గొని సేవలనందించారు.

ఇంటింటా ఓమ్ నమ:శివాయ ఊరంతా ఓమ్ నమ:శివాయ

అమలాపురం రూరల్, జనవరి 2, ప్రభాతవార్త

ప్రజలలో భక్తి భావం పెంపొందించాలనే ఉద్దేశ్యంతో కార్తీకమాసం 30రోజులు, అనంతరం 27రోజులకు ఒకసారి వచ్చే ఆరుద్ర(రాత్రివుండాలి) నక్షత్రం ఆహ్వానించిన వారి ఇంటికి శివపంచాక్షరి మంత్రాన్ని 108 సార్లు పఠించి అనంతరం శివమాల కండువా, పూలమొక్కను (పర్యావరణ పరిరక్షణలో భాగంగా) బహుకరిస్తూ భక్తిభావం పెంపొందించడం జరుగుతుందని చింతా శంకరమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం బండారులంక గ్రామంలో 4సంవత్సరాలు నిర్వహిస్తున్నామని 5వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఈరోజు భోజనపల్లి రమేష్ ఇంటివద్ద నిర్వహించగా రామేష్ బంధువులు, స్నేహితులతో ఒక పండుగగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఇంటింటా ఓమ్ నమ:శివాయ ఊరంతా ఓమ్ నమ:శివాయ కార్యక్రమం రూపకల్పనలో పుత్సల వరదరాజు, బళ్ల వీర్రాజు, చింతా బాలాజీ, కొండా వీరసూర్యనారాయణ, బిళ్ల వెంకటేశ్వరరావు, పడవల సుబ్రహ్మణ్యం, కొండా శ్రీనివాస్, నల్లా సత్యానందం, గుమ్మడి సత్యనారాయణ తనకు సహకరించారని తెలిపారు.

డీలర్లు నాణ్యమైన సరుకులు పంపిణీ చెయ్యాలి

రాష్ట్ర ఆహార మండలి సభ్యులు శ్రీనివాసరావు

అమలాపురం రూరల్, జనవరి 2, ప్రభాతవార్త

ప్రభుత్వ చౌకధర డిపోల డీలర్లు సక్రమంగా నాణ్యమైన సరుకులు ఇవ్వాలని లేనిచో విజయవాడ ఫుడ్ కోర్టులో కేసులు పెడతామని డీలర్లను రాష్ట్ర ఆహార మండలి సభ్యులు నాగాబత్తుల శ్రీనివాసరావు హెచ్చరించారు. అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామపరిధిలో 34వ రేషన్‌షాపుని ఆకస్మికంగా తనిఖీచేసారు. ఈ సందర్భంగా ఆయన డీలర్లతో మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చంద్రన్న కానుకల కిట్లను పంపిణీ చేస్తున్నారని అవి సక్రమంగా అందించాలని అన్నారు. తరువాత చంద్రన్న కానుకల కిట్లను తనిఖీచేసి సరుకుల నాణ్యతపై_ వ్యక్తంచేసారు. తనిఖీలో శ్రీనివాసరావుతో పాటు గ్రామ సర్పంచ్ బడుగు త్యనారాయణ, చెనేత సొసైటీ అద్యక్షులు పుత్సల వరదరాజు, ఉప సర్పంచ్ పిచ్చుక శ్యామ్, అయితాబత్తుల వెంకటకృష్ణారావు, బళ్ల వీర్రాజు, బండి సుబ్బారావు, ఎమ్.పి.టీ.సి మందా నాగలక్ష్మీ, కొల్లు అంబేత్కర్, గుమ్మడి వరదరాజు, అత్తిలి శ్రీను, సెక్రటరీ సూరపరాజు, విఆర్ఒ జయరాజు అడపా భాస్కరరావు తదితరులు ఉన్నారు.

శిరోముండనంకేసులో తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తున్నా

మండలాధ్యక్షుడు పెట్టా శ్రీనివాస్‌పై ఎంఎల్‌ఏ తోట ఫైర్

కె.గంగవరం(ద్రాక్షారామ), జనవరి 2, ప్రభాతవార్త

ఒకటి రెండు సంవత్సరాలు కాదు 21 సంవత్సరాలుగా తాను వెంకటాయ పాలెం శిరోముండనం కేసులో తాను తీవ్ర మానసిక సంక్షోభం ఎదుర్కొంటున్నానని రామచంద్రపురం ఎంఎల్‌ఏ తోట త్రిమూర్తులు ఆవేదన వ్యక్తం చేసారు. ఆయన కోటిపల్లి బహిరంగ సభలో మాట్లాడుతూ తాను వ్యక్తిగత విషయమైన శిరోముండనం గురించి అందరికీ తెలియాలని అందుకే విషయాన్ని ఇక్కడ చెబుతున్నానన్నారు. స్దానిక మండల అద్యక్షుడైన పెట్టా శ్రీనివాసరావు కోవర్టుగా పనిచేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. శిరోముండన బాధితులను ఆయన దగ్గరుండి విశాఖపట్నం ప్రత్యేక న్యాయస్దానానికి తీసుకువస్తున్నారని , అసలు ఆయన తనను వ్యక్తిగతం విరోధినా లేక పార్టీ పరంగానో తేల్చిచెప్పాలని సమావేశంలో నిలదీసారు.తనను రాజకీయం ఎదుర్కొనలేక ఎంపిపి,మాజీ మంత్రి బోస్‌లు ఈవిధంగా కక్షసాదిస్తున్నారని ఆయన అన్నారు.నియోజకవర్గంలోని 30 వేలమంది దళితులంతా తనకు ఓట్లు వేయడం వల్లే నాలుగుసార్లు ఎంఎల్‌ఏగా గెలిచానన్నారు. శిరోముండనం కేసును భూతంలా చూపించి మీరు లబ్దిపొందాలని చూస్తున్నారని అయితే మీరు మళ్లీ ఎంఎల్‌ఏ గా గెలవడం కలేనని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్బంగా ఎంపిపి పెట్టా తాను న్యాయవాదినని అందుకే కేసు గురించి వెళ్లడం జరిగిందని వివరించారు. అయితే కేసును నువ్వు నల్లకోటు వేసుకుని వాదించు అంటూ ఎంఎల్‌ఏ అసహనం వ్యక్తం చేసారు. ఒక మనిషి ఎంతో అత్యవసరమైన కాలంలో 21 సంవత్సరాలు తాను కేసును ఎదుర్కొవలసి వచ్చిందని, తాను రాజకీయాలలోఉండబట్టే కేసుకు తలొగ్గి కోర్టుకు హాజరవుతున్నానని ,లేకుంటే వేరే విధంగా ఉండేదని ఆయన అన్నారు.ఎవరు ఎన్నికుట్రలు చేసినామళ్లీ సారికూడా తానే ఎంఎల్‌ఏగా గెలుపొందుతానని ఆయన ధీమా వ్యక్తం చేసారు.

4న మత్స్యకారుల ఛలో కాకినాడ

కె.గంగవరం(ద్రాక్షారామ), జనవరి 2, ప్రభాతవార్త

మత్స్యకారుల సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 4 న ఛలోకాకినాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మత్స్యకార పోరాటసంఘం కేంద్ర నాయకులు కర్రి చిట్టిబాబు పిలుపునిచ్చారు. మత్స్యకారులను ఎస్.టి జాబితాలో చేర్చాలని, మత్స్యకారులకు రావాల్సిన రిలయన్స్ నష్ట పరిహారం వెంటనే చెలించాలని, మత్స్యకారులకు 50 సంత్సరాలకే పించన్లు ఇప్పించాలనే ప్రదాన ఎజెండాతో కలక్టర్ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం నిర్వహిసున్నామని జిల్లాలోని మత్స్యకారులంతా ఈ కార్యక్రమానికి తరలిరావాలని ఈసందర్బంగా చిట్టిబాబు పిలుపునిచ్చారు.

బాలికలు ఆత్మరక్షణకు కరాటే శిక్షణ తప్పనిసరి

కరప, జనవరి 2, ప్రభాతవార్త

బాలికలు తమ ఆత్మరక్షణకు కరాటే శిక్షణ నేర్చుకోవడం తప్పని సరి అని కరప మండలం పెద్దాపురప్పాడు జెడ్‌పి స్కూల్ హెచ్‌ఎం పి ఎన్‌వి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్బంగా పాఠశాలలో 9,10 విద్యార్దినీలకు కరాటే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బండి మార్షల్ ఆర్స్ కో ఆర్డినేటర్ టి అబుంబలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమిలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు

కరప, జనవరి 2, ప్రభాతవార్త

జాతీయ సేవా పథకంలో బాగంగా జన్మభూమి కార్యక్రమాల్లో విద్యార్దులు పాల్గొని సేవలు చేస్తున్నట్లు కళాశాల విద్యార్దినీ ,విద్యార్దులను పిహెచ్‌సి ఛైర్మన్ చుండ్రు వెంకన్నారావు ప్రత్యేకంగా అబినందించారు. ఈ సందర్బంగా మంగళవారం వేళంగిలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం డాక్టర్ జిఎస్ఆర్ కృష్ణారావు ఆద్వర్యంలో వేళంగి పంచాయితీ పరిదిలో ప్రజలకు ఐఎస్ఎల్: గూర్చి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ ద్వారా నిర్మాణం చేసుకోవాలని గ్రామ ఇన్‌చార్జి కార్యదర్శి పి సెరోజా రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపకులు ఎం శ్రీనివాస్ ,డివిఎకె వర్మ,లైబ్రేరియన్ .జె రఘురామ్,కె చిన్నాబాయి విద్యార్దినీ విద్యార్దులు పాల్గొన్నారు.

ఎన్ఎంసి బిల్లును నిరసిస్తూ ఆసుపత్రి సేవలు నిలిపివేత

రామచంద్రపురంలో వైద్యులు నిరసన

రామచంద్రపురం, జనవరి 2, ప్రభాతవార్త:

నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు మంగళవారం రామచంద్రపురంలో ప్రైవేటు ఆసుపత్రులు తమ వైద్య సేవలను(ఒపి) నిలిపివేసారు. ఉదయం ఆరుగంటలనుంచి సాయంత్రం ఆరుగంటల వరకు ఆసుపత్రుల్లో వైద్య సేవలను నిలిపివేసి వైద్యులు తమ నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ కౌన్సిల్ రామచంద్రపురం శాఖ అధ్యక్షుడు డాక్టర్ పాలపర్తి వెంకట రత్నం మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందని, ఇది పూర్తిగా ప్రైవేటు మెడికల్ కాలేజీలకు అనుకూలంగా ఉందన్నారు. ఈ బిల్లు వల్ల 40శాతం సీట్లు మాత్రమే ప్రభుత్వ కోటాగా వస్తుందన్నారు. ఈ కమి షన్‌లో వైద్యులు కానివారు సభ్యులుగా కొనసాగే పరిస్థితిని ప్రభుత్వం కల్పి స్తుందన్నారు. అంతేకాకుండా భారత దేశంలో ఎంబిబిఎస్ చదివి పాసైనవారు, తిరిగి అర్హత పరీక్ష రాసి ప్రాక్టీస్ చేయాల్సి వస్తుందన్నారు. ఇతర దేశాలలో చదివిన వారు ఎటువంటి అర్హత పరీక్ష రాయకుండా ప్రాక్టీస్ చేయవచ్చునన్నారు. ఇటువంటి వ్యతిరేక బిల్లును తీసుకొస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా తాము ఐఎంఎ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు ఈ రోజును రామచంద్రపురంలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒపి సేవలు నిలిపివేసామన్నారు. అయితే ఎమర్జెన్సీ కేసుల వ్యవహారంలో మినహాయింపు ఇచ్చామన్నారు. ఈ నేపధ్యంలో ఇప్పటికైనా ప్రభుత్వం ఇటువంటి ప్రజావ్యతిరేక నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును ప్రవేశపెట్టకుండా ఉపసంహరించుకోవాలని డాక్టర్ వెంకట రత్నం ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ రామచంద్రపురం శాఖ కార్యదర్శి జి.జె.ఆర్ చౌదరి, డాక్టర్ చెలికాని స్టాలిన్, డాక్టర్ రామారావు, కవిత, డాక్టర్ యనమదల మురళీకృష్ణ, డాక్టర్ గిరిబాల, సాయిప్రభ తదితరులు పాల్గొన్నారు.

చెరుకుంపాలెంలో ప్రవేటు వైద్యునికి ఘన సన్మానం

రాజవొమ్మంగి, జనవరి 2, ప్రభాతవార్త

ప్రవేటు వైద్యునిగా 25సం.లు పాటు ప్రాథమిక సేవలు అందిస్తున్న ముళ్ళపూడి సత్యమోహన్(కోరుకొండ)ను మంగళవారం చెరుకుపాలెంలో టిడిపి నేతలు, ప్రజ ాప్రతినిధులు పూలమాలలు వేసి శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. పంచాయతీ పరిధిలో సామాన్యులు అనారోగ్య సమస్యలను గుర్తించి ప్రాథమిక వైద్యం సకాలంలో అందించి ప్రభుత్వ వైద్యానికి తరలించడానికి సత్యమోహన్ కృషి చేస్తున్నారని టిడిపి తెలుగు యువత కార్యదర్శి తోలాటి దుర్గాప్రసాద్ అన్నారు. ఈకార్యక్రమంలో సత్యమోహన్, తోలాటి దుర్గాప్రసాద్, ఉపసర్పంచ్ కొండ పెదఅప్పారావు, నక్కా గోవింద్, దానియేలు, ఆవాల ఏసుబాబు, నాగు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

గంగాధర్ సేవలు మరువలేనివి

కాకినాడ సిటీ, జనవరి 2, ప్రభాతవార్త:

కాకినాడ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ (కేసీబీఎస్) మేనేజర్‌గా సేవలందించి పదవీ విరమణ చేసిన చీమలకొండ గంగాధరం దంపతులను సోమవారం ఘనంగా సన్మానించారు. 37ఏళ్లపాటు సుదీర్ఘ సేవలందించిన ఆయనను సంస్థ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో సత్కరించారు. సభకు అధ్యక్షత వహించిన కేసీబీఎస్ అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ సాధారణ ఉద్యోగిస్థాయి నుంచి మేనేజర్ స్థాయివరకు గంగాధరం అందించిన సేవలు మరువలేనివని, మిగిలిన ఉద్యోగులకు ఆయన ఆదర్శప్రాయంగా నిలుస్తారన్నారు. కేసీబీఎస్ ఉపాధ్యక్షుడు పెరెడ్డి సందీప్ మాట్లాడుతూ ఎల్లపుడూ సంస్థకు అంకితభావంతో పనిచేసే ఉద్యోగుల్లో ఆయన ముందంజలో ఉన్నారని, సమర్ధతతో చేసే సేవలకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా సన్మానగ్రహీత గంగాధరం మాట్లాడుతూ సంస్థతో తనకుగల అనుబంధాన్ని వివరించారు. అందరి సహకారంతో తాను ఈ స్థాయికి చేరగలిగినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీబీఎస్ మాజీ చైర్మన్ కోసూరి సీవీ రాఘవి, కేసీబీఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు ముత్తా మధు, రెడ్డి రాజేంద్రకుమార్, ఎం.వి.రమణ, వి.శివబాలయోగి, అసిస్టెంట్ మేనేజర్ పాండురంగారావు, బ్యాంకు రికవరీ హెడ్ సముద్రరావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమితోనే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

ముమ్మిడివరం, జనవరి 2, ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ద్వారా పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ చెల్లి శాంతికుమారి అశోక్ అన్నారు. ఒకటో వార్డు రాజులపాలెం ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్‌లో నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఆధ్వర్యంలో కమిషనర్ పి.రవివర్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. అనంతరం 17, 18 వార్డులకు సంబంధించి లంక తల్లమ్మ ఆలయం వద్ద గ్రామసభ జరిగింది. ఈ గ్రామసభలలో మా తెలుగుతల్లి గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభించి ప్రతిజ్ఞ, ముఖ్యమంత్రి సందేశం ప్రజలకు వాయిస్, టీవి ద్వారా చూపించారు. కొత్తలంక పిహెచ్‌సి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. అలాగే వెటర్నిటీ క్యాంపు కూడా నిర్వహించారు, 1, 17, 18 వార్డుల గ్రామసభలలో సంక్రాంతి సందర్భంగా సంక్రాంతి కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్‌ఛైర్మన్ దివి మహాలక్ష్మి, కౌన్సిలర్లు జగతా గోవిందరావు, లోకినీడి వెంకటేశ్వరరావు, ములపర్తి బాలకృష్ణ, శీలం కృష్ణమూర్తి, పట్టణ ప్రముఖులు చెల్లి అశోక్, దొమ్మేటి రమణకుమార్, పట్టణ టిడిపి కన్వీనర్ రెడ్డి సుధీర్, దివి వెంకటేశ్వరరావు, పితాని నరసింహమూర్తి, విళ్ళ వీరాస్వామినాయుడు, సలాది శ్రీను, బొక్కా రుక్మిణి, సాగా రాజేష్, గొల్లపిల్లి గోపి, నడింపల్లి శ్రీనివాసరాజు, బి.ఎస్.బి.ఆర్.చౌదరి, కుడుపూడి జయబాబు, గుబ్బల వెంకటేశ్వరరావు, నిచ్చెనకోళ్ల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహాపాదయాత్ర పోస్టరు విడుదల

ముమ్మిడివరం, జనవరి 2, ప్రభాతవార్త

ఈ నెల 7, 8, 9 తేదీల్లో ప్రారంభమవుతున్న కాంగ్రెస్‌పార్టీ మహా పాదయాత్ర పోస్టరును విడుదల చేసారు. ఈ నెల 7న ధవళేశ్వరం నుంచి పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి నేతృత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నుంచి ముఖ్యమైన నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. మంగళవారం స్థానిక ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో పీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఎ.జె.వి.బుచ్చిమహేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంగిరెడ్డి త్రినాధరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాదయాత్రకు లోగును విడుదల ఏసారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే అంశంపై వ్యూహరచన చేసారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు ధవళేశ్వరం చేరుకుని పాదయాత్ర ప్రారంభమవుతుందని, 7, 8, 9 పోలవరం చేరుకుని 10వ తేదీన పోలవరంలో సామూహిక సత్యాగ్రహం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్మెత్స జగ్గరాజు, ముషిణి రామకృష్ణారావు, కాశి లక్ష్మణస్వామి, పి.ఉదయభాస్కరవర్మ, వడ్డే నాగేశ్వరరావు, కుడుపూడి శంకరరావు, ఎం.టి.ప్రసాద్, గోడిభాస్కరరావు, ఎస్.శేఖర్, కె.అచ్యుతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు

ముమ్మిడివరం, జనవరి 2, ప్రభాతవార్త

ముమ్మిడివరం తారా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహించారు. మంగళవారం ఐదోరోజు సందర్భంగా సందర్భంగా ఇంటింటిని సందర్శించి ఆర్థిక, సామాజిక సర్వేలు నిర్వహించారు. గ్రామస్తులకు ఆధార్‌కార్డు, బ్యాంకు నెంబరుకు, ఫోన్ నెంబరుకు అనుసంధానం చేయించుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్తిబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.లక్ష్మణస్వామి, అధ్యాపకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విలీన మండలాల్లో హోమ్ మంత్రి పర్యటన

ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాం భద్రతా ఏర్పాట్లను చేపట్టిన పోలీసులు

చింతూరు, జనవరి 2, ప్రభాతవార్త

రాష్ట్ర హోమ్‌శాఖమంత్రి నిమ్మకాల చినరాజప్ప నేడు విలీన మండ లాల్లో పర్యటించనున్నారు. జన్మభూమి కార్యక్రమములో పాల్గొనటం కోసం ఆయన విలీన మండలాల పర్యటనకు వస్తున్నారు. ఉదయం 9.20చింతూరు ఐటిడిఎ చేరుకొని చింతూరు ఐటిడిఎ కార్యలయం వెనుక నిర్మిస్తున్న నూతన భవనానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఆర్టీఎ కార్యలయాన్ని ఆయన ప్రారంభిస్తారు. అక్కడ నుండి నేరుగా నెల్లిపాక చేరకొని అక్కడ జన్మభూమి కార్యక్రమములో పాల్గొంటారు. మంత్రి పర్యటన నేపధ్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిగత్నం కాగా భద్రాత ఏర్పాట్లలో పోలీసులు నిగమ్నమయ్యారు. అధికారి పార్టీ నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలకటం కోసం భారీ ఎత్తున ఏర్పాట్లు చేపడుతున్నారు.

రోటరీసేవలు సమాజానికి వరం: ఆంజనేయమూర్తి

కాకినాడ సిటీ, జనవరి 2, ప్రభాతవార్త:

రోటరీక్లబ్ కాకినాడ ఏర్పాటుచేసి 75సంవత్సరాలైన సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, సీనియర్ ఆడిటర్ కేవీఎస్ ఆంజనేయమూర్తి జన్మదినం పురస్కరించుకుని రోటరీక్లబ్‌లో భారీస్థాయి వేడుకలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు చోడవరపు మూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటైన సభలో ఆంజనేయమూర్తి మాట్లాడుతూ పిఠాపురం మహారాజా నేతృత్వంలో ఏర్పడిన కాకినాడ రోటరీ అనేక నూతనక్లబ్‌ల ఆవిర్భావానికి వేదికవడం ఆనందమన్నారు. సమాజసేవకు రోటరీసభ్యులు అంకితమవడం ఆనందం కలిగిస్తోందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ వాకచర్ల సూర్యం, రోటరీ గవర్నర్ వీరభద్రారెడ్డి, జి.కె.శ్రీనివాస్ తదితరులు ఆంజనేయమూర్తి ఆధ్వర్యంలో రోటరీ సేవాప్రపంచంలోకి వచ్చిన తమకెంతో మేలు కలిగిందని, తద్వారా సమాజసేవకు అంకితమవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్‌జూబ్లీ అధ్యక్షుడు ఉదయభాను, స్మార్ట్‌సిటీ అధ్యక్షుడు వాకచర్ల రవి, కె.సూర్యనారాయణ, గ్రంధి రాజా, వై.వెంకటేష్ తదితరులు ఆంజనేయమూర్తిని ఘనంగా సత్కరించారు.

దంతవైద్యులు దాతృత్వంలో విద్యార్థుల ఆనందం

కాకినాడ సిటీ, జనవరి 2, ప్రభాతవార్త:

ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సభ్యులు స్థానిక పెగోడా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకందిస్తున్న దాతృత్వంపట్ల పాఠశాల యాజమాన్యం ఆనందించారు. ఉచిత దంతవైద్య శిబిరం నిర్వహణకు వెళ్లిన ఐడీఎ బృందం ఎదుట పిల్లలు తమ ప్రావీణ్యత చాటుకున్నారు. సీనియర్ దంతవైద్యులు డా.రావు, జమ్మి శిరీష, డా.అడ్డాల సత్యనారాయణ తదితరులు రూ.12వేల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయినికి అందచేశారు. ఈ మొత్తంతో పాఠశాలలో బల్లలు ఏర్పాటుచేయాలని కోరారు. విద్యార్థుల్లో కళలను గుర్తించిన అసోసియేషన్ అధ్యక్షుడు డా.రఘురాం డ్రమ్స్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవిచంద్, పి.శిరీష, సభ్యులు చైతన్య, దీప్తి, అమృత, అజయకుమార్, రమ్య, శ్రీనివాస్, పద్మావతి, కార్పొరేటర్ లక్ష్మిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

కోడిపందాలపై పోలీసులు దాడి

7 గురు వ్యక్తులు అరెస్టు

కాజులూరు, జనవరి 2, ప్రభాతవార్త

కాజులూరు మండలం శీల లంకలో గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై గొల్లపాలెం పోలీసులు దాడి చేసారు. ఎస్ఐ ఎస్ జబ్బీర్ తన సిబ్బందితో పాల్గొనగా సుమారు 7గురు వ్యక్తులను దొరికారని వార్ని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 2 కోడి పుంజులను, రెండు కోడి కత్తులను ,నాలుగు మోటారు సైకిళ్లు స్వాదీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్డుకు పంపుతున్నట్లు తెలిపారు.

అమలాపురంలో 'జన్మభూమి-మా ఊరు' తొలి రోజు జయప్రధం

అమలాపురం, జనవరి 02, ప్రభాతవార్త

నిరుపేదల సంక్షేమానికి నిరంతరం కృషికి నిర్విరామంగా ప్రయత్నం జరగాలనే ఉద్దేశంతో పనిచేసే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ప్రారంబంలో భాగంగా అమలాపురంలోని మున్సిపాలిటీ పరిధిలోని 3,5,6 వార్డులలో ముందుగా గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ మెట్ల రమణబాబు ముఖ్యఅతిధిగా విచ్చేసి ఎమ్మెల్యే బాటుగా పాల్గొన్నారు. ఈ సభలు ముఖ్యంగా పేదలకు సంబందించిన సంక్షేమ పధకాలపై అవగాహన, పొదుపు సంఘాల ప్రగతి, ఎన్‌టిఆర్ భరోసా, రేషన్ కార్డులు, నూతన పించన్లు తదితర విషయాలపై నిర్వహించారు. ఈ కార్యక్రమలలో వైస్‌ఛైర్‌పర్సన్. పెచ్చెట్టి విజయలక్ష్మి, ఆయా వార్డు సభ్యులు, నాయకులు నల్లాస్వామి, తిక్కిరెడ్డి నేతాజీ, అల్లాడ సోంబాబు, వలవల శివరావు, భాస్కర్ల రామకృష్ణ మరియు మున్సిపల్ కమీషనరు సిహెచ్, వి.వి.ఎస్.బాపిరాజు, డిఇ.కె.అప్పలరాజు ఇతర శాఖల అదికార్లు , అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



గత జన్మభూమి-మాఊరు నిలిచిన సర్పంచులుతో సబ్‌కలెక్టర్ సమీక్ష



శరభవరంలో సర్పంచులుతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ డా.వినోద్‌కుమార్

రాజవొమ్మంగి, జనవరి 2, ప్రభాతవార్త

గత యేడాది జనవరిలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిలిచిన పంచాయతీ సర్పంచులుతో మంగళవారం రంపచోడవరం సబ్‌కలెక్టర్ డా.వినోద్‌కుమార్ శరభవరంలో మంగళవారం మాట్లాడారు. వాల్మీకి కులధ్రువపత్రాలు, కిర్రాబు మదేరువాగుపై ఆనకట్ట సమస్యపై పంచాయతీలల్లో గ్రామసభలను ప్రజలు స్వచ్ఛందంగా బహిష్కరించడం జరిగిందని జెడ్డంగి, తంటికొండ,వాతంగి సర్పంచులు కొంగర మురలీకృష్ణ, ఆగూరి శుభలక్ష్మి, జుర్రా జాన్‌బాబు సబ్‌కలెక్టర్‌కు సమస్యలను వివరించారు. కార్యక్రమంలో డా.వినోద్‌కుమార్, సర్పంచులు కె.మురలీకృష్ణ, శుభలక్ష్మి, జాన్‌బాబు, మండల వైకాపా కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, చీడిపల్లి అప్పారావు, నాగులపల్లి కుశరాజు, దాట్ల వెంకటేష్‌రాజు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారానికే జన్మభూమి-మాఊరు

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



నీలాద్రిరావుపేటలో జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గండేపల్లి, జనవరి 2, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం గండేపల్లి మండలం నీలాద్రిరావుపేటలో నిర్వహించిన జన్మభూమి మా-ఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే నెహ్రూ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పధకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించి ఎంతో ఆనందోత్స వాలతో పండుగను జరుపుకునే విధంగా ప్రతీ యేడాది 2వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం 5వ విడత జన్మభూమిని జరుపుకుంటున్నామని దీనిలోను అర్హులైన లబ్ధిదారులకు ఫించన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న భీమా పత్రాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, రైతులకు రాయితీలపై వ్యవసాయ పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. జన్మభూమి మా-ఊరు కార్యక్రమాన్ని గ్రామగ్రామానా పండుగలా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తొలుత జడ్. రాగంపేటలో జన్మభూమి కార్యక్రమానికి ఆత్మ చైర్మన్ కందుల చిట్టిబాబు, ముఖ్య అతిధిగా హాజరయ్యారు. చిన్నారులకు అన్నప్రాశన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ డైరెక్టర్ కందుల కొండయ్యదొర, జడ్‌పిటిసి యర్రంశెట్టి వెంకటలక్ష్మి బాబ్జీ, స్పెషల్ ఆఫీసర్ ఎడిఏ చంద్రశేఖర్, బొడ్డు సత్తిరాజు, కందుల గోవిందచౌదరి, ఎంపిడిఓ కె. రమేష్, తహాశీల్దార్ కె. గీతాంజలి, సర్పంచ్‌లు దేవరపల్లి సత్యనారాయణ, గజ్జి లక్ష్మీ గంగారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



క్రీడారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కత్తిపూడి, జనవరి 02, ప్రభాతవార్త

మండల కేంద్రమైన శంఖవరంలో కబాడి క్రీడాకారులకు టిడిపి నేత, అన్నవరం ట్రస్టుబోర్డు చైర్మన్ పర్వత రాజుబాబు,జానకి దంపతుల తనయుడు పర్వత వివేక్ పంపిణీ చేసారు. స్థానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పర్వత చిట్టిబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. ఈ సందర్భముగా వివేక్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలతో ఆశక్తి పెంచుకోవాలని, క్రీడల ద్వారా శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఆనందాన్ని పొందవచ్చునన్నారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభావంతులై గ్రామానికి,తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అడపా సతీష్, నాగరాజు, వీరబాబు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి సద్వినియోగం చేసుకోవాలి

జాయింట్ కలెక్టర్ మల్లికార్జున్

తాళ్లరేవు, జనవరి 2, ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు పొందేందుకు ప్రభుత్వంతో ముడిపడి ఉన్న పనులను చేయించు కునేందుకు జన్మభూమి కార్యక్రమాన్ని సద్దినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం మల్లికార్జున్ తెలిపారు.ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రభుత్వం పధకాలపై మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా తాళ్లరేవు మండలంలో అయన పర్యటించారు. పిల్లంక పంచాయితీలో ప్రారంబమైన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఎండిఓ సిహెశ్రీచ్ చినబాబు, తహాశీల్దారు ఎల్ జోసెప్, జిల్లా వైద్యాదికారి ఎం చెంచయ్య, జెడ్‌పిటిసి పి రామలక్ష్మి, ఎంపిపి టి అనంతలక్ష్మి, అదికార్లు ఆద్వర్యంలో నిర్వహించిన పలు శాఖల అదికార్లు వారి ప్రగతి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంజా లక్ష్మి అద్యక్షతన జరిగిన వివిద శాఖల అదికార్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కరప,జనవరి 2,ప్రభాతవార్త

కరప మండలం వేములవాడలో రోడ్డు ప్రమాదంలో వ్యక్తి ద్వారపురెడ్డి వెంకటేష్(25)మృతి చెందాడు,వివరాల్లోకి వెళితే మండపేటకు చెందిన ద్వారపురెడ్డి వెంకటేష్ ,మేకా వినోద్‌కుమార్,టేకి బాలాజీ సోమవారం మద్యహనం కాకినాడ మోటారు సైకిల్‌పై వచ్చారు. పనులు చూసుకుని తిరుగుప్రయాణంలో వేములవాడ వద్దకు వచ్చే సరికి ఎదురుగా వస్తున్న మోటారు సైకిల్ లైటింగ్ కళ్లకు తగలడంతో రోడ్డుపక్క చెట్టును బలంగా డీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని స్దానికులు కరప పోలీసులకు,108 అంబులెన్సుకు సమాచారం అందించారు. ఈ సంఘటనలో ప్రమాదం జరిగిన వెంటనే వెంకటేష్ మృతి చెందగా,బాలాజీ,మేకా వినోత్‌కుమార్‌లకు తీవ్రగాయాలతో కాకినాడ తరలించారు. వీరికి చికిత్స జరుగుతుందని,వేంకటేష్ మృతి చెందనట్లు కరప ఎఎస్ఐ గంగరాజు తెలిపారు ,కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామన్నారు.